RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in




సంపుటి -13 సంచిక - 480 | 27 సెప్టెంబర్ ఆదివారం 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--

## 'కాంగ్రెస్ లక్ష్యమేంటో

# బయటపడింది..

### - రేవంత్ 'గాంధీ పరివార్'పై బీజేపీ ఫైర్

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన 'గాంధీ పరివార్–సంఘ్ పరివార్' వ్యాఖ్యలు రాజకీయంగా చర్చకు దారితీశాయి. కేరళలోని నిలంబూర్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో రేవంత్ మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు కోసం జరుగుతున్న రాజకీయ పోరు ఈ రెండు పరివార్ల మధ్యేనని అన్నారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ స్పందించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోను భండారీ సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో పంచుకున్నారు. రేవంత్ 'గాంధీ పరివార్' కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు.

'కాంగ్రెస్ లక్ష్యం అదే' అంటూ ఆరోపణ

రేవంత్ వ్యాఖ్యలు కాంగ్రెస్ రాజకీయ లక్ష్యాన్ని బయటపెట్టాయని భండారీ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రధాన ఉద్దేశం గాంధీ కుటుంబాన్ని తిరిగి అధికారంలోకి తీసుకురావడమేనని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నికల సంఘం, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం వంటి అంశాల కంటే కుటుంబ రాజకీయాలకే కాంగ్రెస్ ప్రాధాన్యం ఇస్తోందని విమర్శించారు.

గాంధీ–వాద్రా కుటుంబ పాలన అంటూ విమర్శలు గుప్పించిన భండారీ పలు చారిత్రక, రాజకీయ అంశాలను ప్రస్తావించారు. ఎమర్జెన్సీ, 1984 సిక్కు వ్యతిరేక అల్లర్లు, 26/11 ముంబయి ఉగ్రదాడుల సమయంలో భారత స్పందన వంటి అంశాలను ఆయన గుర్తుచేశారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం, దేశ ఆర్థిక పరిస్థితి, పేదరికం వంటి అంశాలపైనా వ్యాఖ్యలు చేశారు.

అసలు రేవంత్ ఏం అన్నారు?

నిలంబూర్‌లో ఆర్యదాన్ ముహమ్మద్–2026 బెస్ట్ పబ్లిక్ సర్వెంట్ అవార్డు అందుకున్న సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశ భవిష్యత్తు కోసం



'గాంధీ పరివార్', 'సంఘ్ పరివార్' మధ్య పోరు జరుగుతోందని అన్నారు. గాంధీ కుటుంబానికి చెందిన పలువురు దేశం కోసం త్యాగాలు చేశారని పేర్కొన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చూడటమే తనకు మిగిలిన రాజకీయ లక్ష్యమని కూడా చెప్పారు.

## సీఎం విజయ్

# నటనను ఇంకా ఆపలేదు

### : స్టాలిన్



తమిళనాడు ముఖ్యమంత్రి, టీవీకే అధినేత విజయ్‌పై మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎం.కే. స్టాలిన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సినిమాలకు స్వస్తి పలికినప్పటికీ, ప్రజల ముందు విజయ్ ఇంకా నటిస్తూనే ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఈ మేరకు శనివారం 'ఎక్స్' వేదికగా ఆయన ఒక పోస్ట్ చేశారు. మధురాంతకం అసెంబ్లీ ఉప ఎన్నికల ప్రచారంలో విజయ్ నటనను తాను ప్రత్యక్షంగా చూశానని స్టాలిన్ పేర్కొన్నారు. డీఎంకేను ఒక దుష్టశక్తిగా, టీవీకేను పవిత్ర శక్తిగా విజయ్ అభివర్ణించడం హాస్యాస్పదమని విమర్శించారు. విజయ్ ప్రభుత్వ హయాంలో పరిపాలన పూర్తిగా విఫలమైందని, రాష్ట్రంలో విద్యుత్ కోతలు, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, పాల కొరత, శాంతిభద్రతల క్షీణత వంటి సమస్యలు పెరిగిపోయాయని ఆరోపించారు. గత డీఎంకే ప్రభుత్వ పథకాలకే పేర్లు మార్చి టీవీకే ప్రభుత్వం అమలు చేస్తోందని ఆయన మండిపడ్డారు. జెమ్ గ్రానైట్స్ ఛైర్మన్ ఆర్. వీరమణికి సంబంధించిన పోక్సో కేసులో డీఎంకేపై విజయ్ చేస్తున్న ఆరోపణలు కేవలం నిరాధారమని స్టాలిన్ కొట్టిపారేశారు. ఈ విషయంపై తాను ఇప్పటికే అసెంబ్లీలో స్పష్టమైన వివరణ ఇచ్చానని గుర్తుచేశారు. దర్యాప్తు దశలో ఉన్న అంశాలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవద్దని మద్రాస్ హైకోర్టు ఆదేశించినప్పటికీ, ఎన్నికల ప్రచారంలో విజయ్ పదేపదే ఈ అంశాన్ని ప్రస్తావించడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రజల ముందు నటించడం మాని, ముఖ్యమంత్రి పదవికి ఉండాల్సిన రాజకీయ హుందాతనాన్ని ప్రదర్శించాలని విజయ్‌కు స్టాలిన్ హితవు పలికారు.

# గణేశ్ నిమజ్జనం సక్సెస్..

### పోలీసులతో కలిసి డ్యాన్స్ చేసిన సీపీ సజ్జనార్



హైదరాబాద్ నగరంలో గణేశ్ నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తును విజయవంతంగా నిర్వహించడంతో పోలీసు యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. ఈ సందర్భంగా హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తన సిబ్బందితో కలిసి సంబరాలు జరుపుకున్నారు. నిమజ్జన ప్రక్రియ ముగిసిన అనంతరం, తెలంగాణ తల్లి ఫ్లైఓవర్ కింద పోలీసు సిబ్బందితో కలిసి సీపీ సజ్జనార్ నృత్యం చేశారు. 'ది ప్యారడైజ్' చిత్రంలోని 'ఆయా షేర్' పాటకు ఆయన చిందులేశారు. గత కొన్ని రోజులుగా విధుల్లో నిమగ్నమై అప్రమత్తంగా ఉన్న పోలీసులు, నిమజ్జనం ప్రశాంతంగా పూర్తి కావడంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఉన్నతాధికారి స్వయంగా వారితో కలవడంతో సిబ్బందిలో ఉత్సాహం రెట్టింపైంది. మరోవైపు, నగరంలో నిమజ్జన క్రతువు ముగియడంతో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలను ఎత్తివేశారు. సచివాలయం పరిసర ప్రాంతాలైన ట్యాంక్‌బండ్, లిబర్టీ, అసెంబ్లీ మార్గాల్లో వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. దీంతో ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ సాధారణ స్థితికి చేరుకుంది.

## రేవంత్ 'నిజాయతీ గల

# మోసగాడు'

### : కేటీఆర్



సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్ 'నిజాయతీ గల మోసగాడు' అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజలు పాలిచ్చే బర్రెను వదిలి తన్నే దున్నపోతును తెచ్చుకున్నారని అన్నారు. తెలంగాణ భవన్‌లో శనివారం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. సత్తూరి యాదగిరి ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికల కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు.

కేసీఆర్ ప్రజల తీర్పును గౌరవించి కాంగ్రెస్ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారని కేటీఆర్ అన్నారు. మూడేళ్లుగా కేసీఆర్ ప్రజల్లోకి రాకపోయినా గల్లీ గల్లీలో ఆయన పాటలు వినిపిస్తున్నాయని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో రైతులు నాట్లు వేసే సమయానికే రైతుబంధు డబ్బులు ఖాతాల్లో పడేవని కేటీఆర్ చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటివరకు మూడుసార్లు రైతుబంధు ఇవ్వలేదని ఆరోపించారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలతో పాటు హామీలన్నీ అమలు చేస్తామని చెప్పి ఒక్క హామీ కూడా పూర్తిగా నెరవేర్చలేదని విమర్శించారు. ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపిస్తే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని భావించారని కేటీఆర్ అన్నారు. కానీ పరిస్థితి 'అన్న వస్త్రానికి పోతే ఉన్న వస్త్రం పోయినట్లు' తయారైందని వ్యాఖ్యానించారు. మహబూబాబాద్‌లో కాంగ్రెస్‌కు ఓటేసి గెలిపించిన నాయకుడు కనిపించకుండా పోయారని ఎద్దేవా చేశారు. 2028 ఎన్నికల్లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 28 నుంచి చేపట్టే పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు.

# 'పండగల సీజన్‌లో బంగారం కొనొద్దు'..

## ప్రధాని మోదీ విజ్ఞప్తి ఫలిస్తుందా?

అత్యవసరమైతే తప్ప బంగారం కొనుగోళ్లకు దూరంగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతీయులకు మరోసారి విజ్ఞప్తి చేశారు. దేశ విదేశీ మారక ద్రవ్య (ఫారెక్స్) నిల్వలను కాపాడుకునేందుకు ఈ చర్య దోహదపడుతుందని ఆయన సూచించారు. త్వరలో రానున్న ధన్‌తేరస్, దీపావళి వంటి కీలక పండగల నేపథ్యంలో ప్రధాని పిలుపునకు ప్రజల నుంచి ఎలాంటి స్పందన వస్తుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇరాన్ యుద్ధం కారణంగా ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతున్న నేపథ్యంలో, 2026 మే నెలలో మోదీ తొలిసారి ఈ విజ్ఞప్తి చేశారు. తాజాగా సెప్టెంబర్‌లోనూ ఆయన ఇదే విషయాన్ని గుర్తుచేశారు. భారత్ తన అవసరాలకు సంబంధించి అత్యధిక శాతం బంగారాన్ని దిగుమతుల ద్వారానే పొందుతోంది. 2026 రెండో త్రైమాసికంలో దేశీయ సరఫరాలో 82 శాతం దిగుమతుల నుంచే లభించింది. దీనివల్ల డాలర్ల రూపంలో చెల్లింపులు పెరిగి, సుమారు 780 నుంచి 785 బిలియన్ డాలర్లుగా ఉన్న ఫారెక్స్ నిల్వలపై ఒత్తిడి పెరుగుతోంది. ప్రధాని విజ్ఞప్తి ప్రభావం ఇప్పటికే కొంతమేర కనిపిస్తోంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో అనవసర కొనుగోళ్లు తగ్గినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది వినాయక చవితి సందర్భంగా బంగారం అమ్మకాల పరిమాణం సుమారు 15 శాతం మేర తగ్గింది. వినియోగదారులు ఎక్కువగా తేలికపాటి ఆభరణాలను ఎంచుకోవడం లేదా పాత బంగారాన్ని మార్చుకోవడం వంటి పద్ధతులకు మొగ్గు చూపుతున్నారు. పండగల సమయంలో బంగారం కొనుగోలు చేయడం అనేది సంప్రదాయం, భావోద్వేగాలతో ముడిపడి



ఉంటుందని గ్రోత్‌వైన్ క్యాపిటల్ నిపుణుడు శుభమ్ గుప్తా అభిప్రాయపడ్డారు. ఇప్పటికే తగినంత బంగారం ఉన్నవారు ఈసారి లాంఛనంగా కొద్ది మొత్తంలో కొనుగోలు చేయడం మేలని ఆయన సూచించారు. కేవలం పెట్టుబడి కోసమైతే, భౌతిక బంగారానికి బదులుగా గోల్డ్ ఈటీఎఫ్‌లు లేదా గోల్డ్ మ్యూచువల్ ఫండ్స్ ఉత్తమ ప్రత్యామ్నాయాలని ఆయన వివరించారు. ఏదేమైనా, ప్రధాని పిలుపునకు అసలైన పరీక్ష రాబోయే పండగల సీజన్‌లోనే ఎదురుకానుంది.

# టాటా చెప్పేసిన 'నైరుతి'..

### చివరి రోజుల్లో కాస్త ఊరట



తెలంగాణలో నైరుతి రుతుపవనాల సీజన్ ముగిసింది. ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షాలు నిరాశే మిగిల్చినా, బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం చివరి రోజుల్లో ఆదుకుంది. గత నాలుగు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా కురిసిన విస్తారమైన వర్షాల కారణంగా వర్షపాతం లోటు గణనీయంగా తగ్గింది. సీజన్ మొత్తం మీద 20 శాతంగా ఉన్న లోటు, ఈ వర్షాలతో 15 శాతానికి పరిమితమైంది. సెప్టెంబర్ 22వ తేదీ వరకు రాష్ట్రంలో 34 శాతం లోటు వర్షపాతం నమోదైంది. అయితే గత నాలుగు రోజుల్లో కురిసిన భారీ వర్షాలతో ఈ నెల లోటు కేవలం 4 శాతానికి పడిపోయింది. ఈ కొద్దిరోజుల్లోనే సగటున 52 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదుకావడం విశేషం. ఈ వర్షాలకు ముందు 18 జిల్లాల్లో లోటు వర్షపాతం ఉండగా, ప్రస్తుతం ఆ సంఖ్య 14కు తగ్గింది. అయితే, ఏ జిల్లాలోనూ అధిక వర్షపాతం నమోదు కాలేదు. మరోవైపు, భారీ వర్షాల ప్రభావంతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం పెరుగుతోంది. శుక్రవారం సాయంత్రానికి 20.2 అడుగులకు చేరిన ప్రవాహం, నేడు (శనివారం) నాటికి 30 అడుగులకు చేరుకోవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో భద్రాద్రి జిల్లా యంత్రాంగాన్ని కలెక్టర్ అప్రమత్తం చేశారు. చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు వరద పోటెత్తడంతో 15 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. భూపాలపల్లి జిల్లాలో వర్షపు నీరు గనుల్లోకి చేరడంతో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలిగింది. వాయుగుండం ప్రభావం ముగియడంతో శనివారం నుంచి రాష్ట్రంలో ఉక్కపోతతో కూడిన వాతావరణం ఉంటుందని వాతావరణ నిపుణులు తెలిపారు. రేపటి (ఆదివారం) నుంచి అక్టోబర్ 2 వరకు రాష్ట్రవ్యాప్తంగా వేడి వాతావరణం ఉండే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
27 సెప్టెంబర్ ఆదివారం 2026

# లడ్డూ వేలంలో ప్రజల సందడి.. గణనాథుడికి ఘన వీడ్కోలు

**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి సెప్టెంబర్ 26:-**

ఇబ్రహీంపట్నం: మున్సిపాలిటీ పరిధిలోని ఓం శక్తినగర్ కాలనీలో బీరప్ప టెంపుల్ వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జన వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. 11 రోజుల పాటు ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథుడిని కాలనీ వాసులు మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు.
వేడుకల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటకు విశేష స్పందన లభించింది. ప్రధాన లడ్డూను యంపల్ల రాణి, శ్రీకాంత్ రెడ్డి దంపతులు రూ.74 వేలకు దక్కించుకున్నారు. మరో లడ్డూను టేకుల పద్మ రాజిరెడ్డి రూ.66,666కు పొందారు. కలశాన్ని గోదాల కల్పన, శ్రీనివాస్ రెడ్డి రూ.50 వేలకు, శాలువా, దోతిని వల్లాస్ సౌమ్య శివ రూ.10,116కు వేలంలో సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ కొండిగారి త్రిలోక్ కుమార్, మాజీ కౌన్సిలర్ ఆకుల మమత ఆనంద్ కుమార్, 20వ వార్డు కౌన్సిలర్ మంద మహేష్ పాల్గొన్నారు. కాలనీ అధ్యక్షుడు యంపల్ల రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి



కొప్పుల కృష్ణ గౌడ్, సలహాదారులు కొర్ర భాస్కర్ నాయక్, ఉపాధ్యక్షులు చీమర్ల సురేష్, దుగ్గి మల్లికార్జున్, గోదాల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి రాజు నాయక్‌తో పాటు కార్యవర్గ సభ్యులు, మహిళలు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# జిల్లా స్థాయికి నంది వనపర్తి క్రీడా ప్రతిభ




**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి సెప్టెంబర్ 26:-**

ఇబ్రహీంపట్నం గురుకుల విద్యాపీఠ్‌లో గురువారం నిర్వహించిన జోనల్ స్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో యాచారం మండలంలోని పీఎం శ్రీ నంది వనపర్తి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు సత్తా చాటారు. ఎస్‌జీఎఫ్ అండర్-14 కబడ్డీ, అండర్-17 వాలీబాల్ విభాగాల్లో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా స్థాయి ఎంపికల్లో అండర్-14 వాలీబాల్ విభాగంలో కే. శ్రీరామ్, కబడ్డీలో ఎం. విష్ణు, అండర్-17 వాలీబాల్‌లో వై. అఖిల్, కబడ్డీ విభాగంలో ఎన్. అజయ్ ఎంపికయ్యారు. విద్యార్థుల ప్రతిభపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ శాస్త్రి, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం అభినందనీయమన్నారు. జిల్లా స్థాయిలోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన పీఈటీ, ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషన్ రాథోడ్, తెలుగు పండితులు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

## "అణచివేతకు ఎదురొడ్డి హక్కుల కోసం పోరాడిన వీరవనిత"

**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి సెప్టెంబర్ 26:-**

తెలంగాణ చరిత్రలో వీరనారి చాకలి ఐలమ్మకు ప్రత్యేక స్థానం ఉందని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. భూమి, భుక్తి, వెట్టి చాకిరీ విముక్తి కోసం ఆమె సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఐలమ్మ 131వ జయంతిని పురస్కరించుకుని శనివారం రంగారెడ్డి జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్.. చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. సామాజిక, ఆర్థిక అణచివేతకు వ్యతిరేకంగా ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యం ప్రజల్లో చైతన్యాన్ని తీసుకొచ్చిందన్నారు. ఆమె పోరాటం తెలంగాణ సాయుధ రైతాంగ ఉద్యమానికి బలాన్ని చేకూర్చిందని తెలిపారు. ఐలమ్మ వంటి మహనీయుల త్యాగాలను సమాజం ఎప్పటికీ గుర్తుంచుకోవాలని అన్నారు.



తెలంగాణ రాష్ట్ర బీసీ ఫ్రంట్ చైర్మన్ జి. మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.. పాలకుర్తి ప్రాంతంలో కౌలుకు తీసుకున్న భూమిలో వ్యవసాయం చేస్తూ, తన పంటను దోచుకునేందుకు ప్రయత్నించిన దొరల పెత్తనాన్ని ఐలమ్మ ధైర్యంగా ఎదుర్కొన్నారని తెలిపారు. తన హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోయిందన్నారు. ఐలమ్మ కేవలం రైతాంగ ఉద్యమ యోధురాలే కాకుండా సామాజిక చైతన్యానికి ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. యువత ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకుని



సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని మల్లేష్ యాదవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి శివ ఆశిష్ సింగ్, బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కేసు రామ్, రజక, వడ్డెర సంఘాల ప్రతినిధులు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, సంఘాల నాయకులు అజయ్, దశరథ్, శ్రీరాములు, వరికుప్పల సుధాకర్, బండ ఆంజనేయులు, అచ్చున నరసింహ, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# హిందీ సాహిత్యంపై విస్తృత ఉపన్యాసం

## - సాహిత్యం, ప్రాచీన సంస్కృతిపై విద్యార్థులకు అవగాహన



**హనుమకొండ సెప్టెంబర్ 26 హైదరాబాద్ ఎస్టేట్:**
కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి, హనుమకొండలో కళాశాల ప్రిన్సిపల్ ఆదేశాల మేరకు హిందీ విభాగం ఆధ్వర్యంలో విస్తృత ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన బిచ్కుంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల హిందీ సహాయ ఆచార్యులు డాక్టర్ జి. రమేష్ బాబు హిందీ సాహిత్య ప్రత్యేకత, ప్రాచీన సంస్కృతి గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో హిందీ విభాగాధిపతి డాక్టర్ టి. సుమతి, హిందీ సహాయ ఆచార్యులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రెడ్‌క్రాస్ పాలకవర్గం ఏకగ్రీవం

## - 15 మంది సభ్యుల ఏకగ్రీవ ఎన్నిక.. - 28న నాలుగు ప్రధాన పదవులకు ఎన్నికలు

**వరంగల్ సెప్టెంబర్ 26 హైదరాబాద్ ఎస్టేట్:**

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వరంగల్ జిల్లా శాఖ 20262029 కాలపరిమితికి నూతన మేనేజింగ్ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
మొత్తం 25 మంది నామినేషన్లు దాఖలు చేయగా, పరిశీలనలో అన్నీ సక్రమంగా తేలాయి. ఉపసంహరణ గడువులో 10 మంది నామినేషన్లు ఉపసంహరించుకోవడంతో మిగిలిన 15 మంది సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
ఎన్నికల అధికారి, జడ్పీ సీఈవో ఎన్. వసంత శనివారం ఫలితాలను అధికారికంగా ప్రకటించారు. ఎన్నికైన వారిలో లెక్కల విద్యాసాగర్, తోట సంపత్, ఎం. పరశురాములు, చొప్పరి సోమయ్య, మామిడాల రమేష్ బాబు, కుసుమ సత్యనారాయణ, మోతె తిరుపతి రెడ్డి, డాక్టర్ గజవెల్లి రాజ్ కుమార్, ముల్క ప్రసాద్, బొల్లం శివ, బేతి అశోక్ బాబు, వడ్డి రాజు, నాదెం శాంతి కుమార్, శనబోయిన రాజ్ కుమార్, పుల్లూరు ప్రవీణ్ కుమార్ ఉన్నారు. 28న ప్రధాన పదవులకు ఎన్నికలు
చైర్మన్, వైస్ చైర్మన్, కోశాధికారి, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యుడి పదవులకు ఈ నెల 28న సోమవారం ఎన్నికలు నిర్వహించనున్నారు.
సాయంత్రం 4 గంటలకు వరంగల్ జడ్పీ సమావేశ మందిరంలో ఎన్నికలు జరుగుతాయని ఎన్నికల అధికారి నోటీసులో పేర్కొన్నారు.

# మధ్యాహ్న భోజనం పరిశీలించిన ఎస్ఎఫ్ఐ

## - మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి : ఎస్ఎఫ్ఐ

**పరకాల సెప్టెంబర్ 26 హైదరాబాద్ ఎస్టేట్:**



ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందేలా చూడాలని కోరారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పరకాల పట్టణంలోని విద్యారంగ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరకాల మండల అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్, పట్టణ అధ్యక్షుడు బొజ్జ హేమంత్, పట్టణ కార్యదర్శి అస్రాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐలమ్మకు బీఆర్ఎస్ నేతల నివాళి

## - పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం: మర్రి యాదవ రెడ్డి

**హనుమకొండ సెప్టెంబర్ 26 హైదరాబాద్ ఎస్టేట్:**

వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా బాలసముద్రంలోని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా కార్యాలయంలో శనివారం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ఆదేశాల మేరకు మాజీ కుడా చైర్మన్, టీజీపీ రాష్ట్ర అధ్యక్షుడు మర్రి యాదవ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా యాదవ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ పోషించిన పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. సామాజిక వివక్ష, దోపిడీ, అణచివేతలకు వ్యతిరేకంగా ఆమె ధైర్యంగా నిలిచి బడుగు, బలహీన వర్గాల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపారని పేర్కొన్నారు. ఆమె ధైర్యం, ఆత్మగౌరవం, పోరాట పటిమ నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు గతంలో నిర్ణయం తీసుకున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఆమె పోరాట చరిత్రను భవిష్యత్ తరాలకు పరిచయం చేయడం, సేవలను స్మరించుకోవడం సమాజ బాధ్యత అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె సాగించిన పోరాటాన్ని స్మరించుకోవాలని




పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

## - రెండు డీఏల ప్రకటనపై ఎమ్మెల్యేకు టీఎన్జీవోస్ కృతజ్ఞతలు



**నర్సంపేట, సెప్టెంబర్ 26, హైదరాబాద్ ఎస్టేట్:**

ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డీఏలు ప్రకటించడంతోపాటు మిగతా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం హామీ ఇవ్వడంపై వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ నాయకులు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని మాధవరెడ్డి హామీ ఇచ్చారు. ఉద్యోగులు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ సంక్షేమ పథకాలు అర్హులైన చివరి వ్యక్తి వరకు చేరేలా బాధ్యతతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షుడు గాజే వేణుగోపాల్ మాట్లాడుతూ ఉద్యోగులంతా సమష్టిగా పనిచేసి వరంగల్ జిల్లాను అన్ని రంగాల్లో రాష్ట్రంలో ముందంజలో నిలపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పాలకుర్తి సదానందం, గౌరవ అధ్యక్షుడు గజ్జల రామ్‌కిషన్, నర్సంపేట యూనిట్ అధ్యక్షుడు కృష్ణమోహన్, కార్యదర్శి మహేందర్, జిల్లా బాధ్యుడు చిరంజీవి, సంఘ నాయకులు పాల్గొన్నారు.

# తలుపులు పగులగొట్టి బెదిరింపులు

## - బీరు సీసాలు విసిరి తలుపులు, అద్దం ధ్వంసం.. కేసు నమోదు

**గీసుగొండ, సెప్టెంబర్ 26 హైదరాబాద్ ఎస్టేట్:**
ఇంట్లోకి చొరబడేందుకు ప్రయత్నించి తలుపులు, అద్దం ధ్వంసం చేసి బెదిరింపులకు పాల్పడిన ఘటనపై గీసుగొండ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఆదర్శనగర్‌కు చెందిన శివరాత్రి రాజమ్మ మేనకోడలు రమ్యకు జాన్పాకకు చెందిన శివరాత్రి రాజుతో 11 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి పదేళ్ల కుమార్తె ప్రణవి ఉంది. భార్యాభర్తల మధ్య వివాదం కారణంగా రెండు నెలలుగా రమ్య తన కుమార్తెతో కలిసి రాజమ్మ ఇంట్లో ఉంటోంది. ఈ క్రమంలో శనివారం తెల్లవారుజామున 3.30 గంటలకు రాజు మరికొందరితో కలిసి రాజమ్మ ఇంటి వద్దకు వచ్చి తలుపులు తీయాలని అసభ్య పదజాలంతో దూషించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. తలుపులు తీయకపోవడంతో బీరు సీసాలు విసిరి తలుపులు, పక్కనే ఉన్న అద్దాన్ని పగులగొట్టి, తలుపులు తీయకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని బెదిరించినట్లు తెలిపారు. భయాందోళనకు గురైన రాజమ్మ చుట్టుపక్కల వారికి సమాచారం ఇవ్వగా, వారు చేరుకునేలోపే నిందితులు అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు పేర్కొన్నారు. రాజమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గీసుగొండ ఇన్‌స్పెక్టర్ డి. విశ్వేశ్వర్ తెలిపారు.

# వరంగల్‌ను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దుతాం

## - గ్రామస్థాయి ప్రతిభకు శిక్షణ.. మెరుగైన వసతులు కల్పిస్తాం
## : ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి




**హనుమకొండ, సెప్టెంబర్ 26 హైదరాబాద్ ఎస్టేట్:**

వరంగల్‌ను క్రీడా రంగంలో ముందంజలో నిలిపి, స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. గ్రామస్థాయి నుంచే ప్రతిభను గుర్తించి శిక్షణ, ప్రోత్సాహం అందించడం ద్వారా అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేయడమే లక్ష్యమన్నారు. వరంగల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 12వ తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్, ఇండియా యూత్ అండర్-18 ఎంపిక శిబిరానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, నగర పోలీస్ కమిషనర్ శ్వేత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ స్టేడియాన్ని కేవలం మైదానంగా కాకుండా క్రీడాకారులకు అవసరమైన అన్ని సౌకర్యాలతో కూడిన క్రీడా కేంద్రంగా అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. మౌలిక వసతుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకున్నారని తెలిపారు. క్రీడలతో యువతలో ఆరోగ్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొన్నారు. వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో క్రీడాకారులకు మెరుగైన శిక్షణ, వసతులు కల్పించేందుకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, క్రీడా సంఘాలు సమన్వయంతో పనిచేస్తాయని తెలిపారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచే యువతకు ప్రభుత్వం అండగా ఉంటుందని నాయిని పేర్కొన్నారు.

# నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి సెప్టెంబర్ 26:-**
అబ్దుల్లాపూర్‌మెట్:
శ్రీ వినాయక నిమజ్జనోత్సవాలను పురస్కరించుకుని అబ్దుల్లాపూర్‌మెట్ మండలం ఇనాంగూడలోని వినాయక సాగర్ వద్ద భక్తిశ్రద్ధలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. మండల సర్పంచ్‌ల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి హాజరై వివిధ ప్రాంతాల నుంచి నిమజ్జనానికి తరలివచ్చిన వినాయక విగ్రహాలకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, సిబ్బంది చేపట్టిన చర్యలను తెలుసుకున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి భక్తులను ఉత్సాహపరిచారు. నిమజ్జన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు విధులు నిర్వర్తిస్తున్న ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందిని ఎమ్మెల్యే సత్కరించారు. భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయడం అభినందనీయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డితో పాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్టోబర్ 4న పద్మశాలి ఇంజనీర్స్ డే వేడుకలు

## అఖిల భారత పద్మశాలి ఇంజనీర్స్ విభాగ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పుట్ట పాండురంగయ్య




**హైదరాబాద్, సెప్టెంబర్ 26:**
అఖిల భారత పద్మశాలి ఇంజనీర్స్ విభాగ సంఘం ఆధ్వర్యంలో అక్టోబర్ 4న ఆదివారం నారాయణగూడ రాజ్‌మొహల్లాలోని పద్మశాలి భవన్‌లో పద్మశాలి విద్యార్థులు, ఉద్యోగుల కోసం కెరీర్ గైడెన్స్, వ్యక్తిత్వ వికాసం, విదేశీ విద్యపై కౌన్సెలింగ్, గ్రూప్ డిస్కషన్స్, మాక్ ఇంటర్వ్యూలు పై ఒకరోజు ఉచిత అవగాహన సదస్సు, ఇంజనీర్స్ డే వేడుకలను నిర్వహించనున్నట్లు ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పుట్ట పాండురంగయ్య తెలిపారు.
శనివారం నారాయణగూడ లోని పద్మశాలి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మసున మోహన్ నారాయణ, చిలుకూరి చంద్రమౌళి, చింతకింది విజయ ప్రసాద్, కస్తూరి శ్రీనివాసులు తో కలిసి ఆయన మాట్లాడారు. ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, పీజీ (టెక్నికల్/నాన్-టెక్నికల్) చదువుతున్న పద్మశాలి విద్యార్థులు, ఉద్యోగులు ఈ సదస్సు లో ఉచితంగా పాల్గొనవచ్చని వారు తెలిపారు. హాజరైన వారికి సర్టిఫికెట్లు,ప్రతిభా పురస్కారాలు అందించనున్నట్లు వారు పేర్కొన్నారు. అలాగే మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, ఎస్ఈఓ, ఆఫీస్ ఎగ్జిక్యూటివ్స్ ఉద్యోగాల కోసం అర్హులైన అభ్యర్థులు తమ రెజ్యూమ్‌లను నేరుగా సమర్పించే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ ఎల్. రమణ, కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి, తెలంగాణ ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఆసక్తిగల అభ్యర్థులు www.padmashaliengineers.com వెబ్‌సైట్ ద్వారా ముందస్తుగా పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు సెల్: 99661 47920 నంబర్ లో సంప్రదించాలని కోరారు.

# కందుకూరు మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 131 వ జయంతి వేడుకలు



**హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి సెప్టెంబర్ 26**
రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం చాకలి ఐలమ్మ వేడుకలను నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా రజక అభివృద్ధి సంస్థ ప్రధాన కార్యదర్శి సోమరాజు వెంకటేష్ పాల్గొన్నారు ఈ యొక్క కార్యక్రమం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో జరిగింది ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ వర్ధంతి జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని తెలియజేసినారు అదేవిధంగా గ్రామాలలో రజకులకు ఆర్థికంగా చేయూత అందించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా నాయకులు బొమ్మరాజు మల్లేష్ మండల నాయకులు సుధాకర్ నరేష్ వెంకటేష్ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు





ఈరోజు మన సాహెబ్ నగర్ డివిజన్ పరిధిలోని త్రినేత్ర యూత్ అసోసియేషన్, సాహెబ్ నగర్ వీకర్ సెక్షన్ మరియు హనుమాన్ యూత్ అసోసియేషన్, వడ్డెర బస్తీ, బతుకమ్మకుంట లో నెలకొల్పిన గణనాధుడిని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న సాహెబ్ నగర్ డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గౌరిశెట్టి మనోజ్ కుమార్ గారు.
త్రినేత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బోరం కృష్ణ, ఉపాధ్యక్షులు బిక్షపతి, హనుమాన్ యూత్ అసోసియేషన్ నిర్వాహకులు వల్లపు సత్తయ్య, వల్లపు యాదయ్య, సదానంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.
గౌరిశెట్టి మనోజ్ కుమార్ - కార్యాలయం

# చిట్యాల మండల ఇన్‌చార్జిగా దాసరపు సురేష్



**హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్**
చిట్యాల: తెలంగాణ రాష్ట్ర వార్డ్ మెంబర్ల ఫోరం చిట్యాల మండల ఇన్‌చార్జిగా తిరుమలపురం గ్రామానికి చెందిన దాసరపు సురేష్‌ను నియమించారు. తెలంగాణ వార్డ్ మెంబర్ల ఫోరం భూపాలపల్లి నియోజకవర్గం కో-ఇన్‌చార్జి మారేపల్లి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఈ నియామకం జరిగింది.
ఫోరం వ్యవస్థాపక అధ్యక్షురాలు నాగవెల్లి జ్యోతి మార్గదర్శకత్వంలో వార్డ్ మెంబర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, వారి హక్కుల సాధన కోసం ఫోరం ఆధ్వర్యంలో కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. చిట్యాల మండల ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించిన దాసరపు సురేష్‌కు పలువురు అభినందనలు తెలిపారు.

# మంచినీటికి తొలి ప్రాధాన్యత..

## గ్రామాల అభివృద్ధికి భారీ కార్యాచరణ




**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి సెప్టెంబర్ 26:-**

రంగారెడ్డి జిల్లా, గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పలు కీలక చర్యలకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తెలిపారు. గ్రామాల్లో ఉపాధి అవకాశాల పెంపుతో పాటు రహదారులు, మంచినీటి వసతులు, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు.
రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో శనివారం రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మెదక్, నల్గొండ జిల్లాల అధికారులతో గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరాపై మంత్రి సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాబోయే రోజుల్లో వర్షాభావం, వరదలు, తాగునీటి అవసరాలను ముందుగానే అంచనా వేసి ప్రాంతాల వారీగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు.

**రూ.3,382 కోట్లతో గ్రామీణ రహదారులు**

ఉమ్మడి నాలుగు జిల్లాల్లో 1,013 గ్రామీణ రహదారుల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. ఇందుకోసం సుమారు రూ.3,382 కోట్ల నిధులను వినియోగించనున్నట్లు చెప్పారు. దసరా అనంతరం అక్టోబర్ 25 లేదా 26 నుంచి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. పనుల నాణ్యత, వేగంపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు.

**వేసవి నీటి అవసరాలపై ముందస్తు ప్రణాళిక**

వర్షపాతం లోటు నేపథ్యంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు సీతక్క తెలిపారు. సింగూరు జలాశయంలో నీటి నిల్వలు పరిమితంగా ఉన్నందున బోర్లు, బావులు, ఇతర స్థానిక నీటి వనరులను ప్రత్యామ్నాయంగా వినియోగించుకునేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. రానున్న వేసవి వరకు నీటి ఇబ్బందులు లేకుండా ఉమ్మడి నాలుగు జిల్లాలకు సుమారు రూ.30 కోట్ల నిధులు సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

**జల సంరక్షణకు 'జలశ్రీ'**

భూగర్భ జలాల పెంపు, వర్షపు నీటి సంరక్షణ కోసం 'జలశ్రీ' కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇంటికి ఇంకుడు గుంత, పంటకు పంట కుంట, ఊరికి ఊట కుంట, బోరు రీచార్జ్ పనులతో పాటు అవసరమైన చోట చెక్‌డ్యామ్‌ల నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. గిరిజన ప్రాంతాల్లోనూ నీటి సంరక్షణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

**ఉపాధి హామీతో మౌలిక వసతుల అభివృద్ధి**

ఉపాధి హామీ పథకాన్ని కేవలం ఉపాధి కల్పనకే పరిమితం చేయకుండా గ్రామాల మౌలిక వసతుల అభివృద్ధికి ఉపయోగించాలని మంత్రి సూచించారు. కాలువలు, డ్రైనేజీలు, సోక్‌పిట్లు, ఫామ్ పాండ్లు, చెరువుల అభివృద్ధి వంటి పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

**గ్రామపంచాయతీ, మహిళా భవనాలకు ప్రాధాన్యత**

రాష్ట్రంలో అవసరమైన ప్రాంతాల్లో గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నట్లు సీతక్క తెలిపారు. ఇప్పటికే చేపట్టిన సుమారు 3,000 భవనాల్లో దాదాపు 1,000 నిర్మాణాలు పూర్తయ్యే దశలో ఉన్నాయని చెప్పారు. మరో 1,800 గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా 9,000కు పైగా మహిళా భవనాలను నిర్మించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

**ప్రతి గ్రామానికి సమగ్ర అభివృద్ధి మ్యాప్**

ప్రతి గ్రామంలోని అవసరాలను గుర్తించి సమగ్ర ప్రణాళిక రూపొందించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. చెరువులు, వాగులు, పాఠశాలలు, ఇంకుడు గుంతలు, ఇతర మౌలిక వసతులను మ్యాప్‌లో గుర్తించి అవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టేలా సర్పంచులకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు.
గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న గ్రామాల్లో అవసరమైన అభివృద్ధి పనులపై తీర్మానాలు చేసి, అందుబాటులో ఉన్న నిధులను ప్రజల అవసరాలకు అనుగుణంగా వినియోగించాలని సర్పంచులకు మంత్రి సీతక్క సూచించారు.

# రూ. 77 వేలకు గణేశ్ లడ్డూ కైవసం

## సుల్తాన్‌షాహి కోట్ల నవభారత్ యూత్ ఆధ్వర్యంలో వేలంపాట

### దక్కించుకున్న కాలే శ్రీనివాస్



హైదరాబాద్,, సెప్టెంబర్ 26: నగరంలోని సుల్తాన్‌షాహి కోట్ల నవభారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గణేశ్ లడ్డూ వేలంపాటను ఘనంగా నిర్వహించారు. ఈ వేలంపాటలో బీజేపీ మాజీ కార్పొరేటర్ దివంగత కాలే ముత్యాలు రెండో కుమారుడు కాలే శ్రీనివాస్ రూ. 77 వేలకు లడ్డూను దక్కించుకున్నారు.
ఈ సందర్భంగా లడ్డూను కైవసం చేసుకున్న కాలే శ్రీనివాస్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులు కె. ఆనంద్, కె. గౌతమ్, కె. రోహిత్, కె. నవ్యాన్ష్, సంజన, మౌనికలను మండప నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం కాలే శ్రీనివాస్ మాట్లాడుతూ.. తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న గణనాథుని లడ్డూ ప్రసాదం దక్కడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ లడ్డూను ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు, బంధుమిత్రులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నగరవ్యాప్తంగా ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగియడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
# హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
27 సెప్టెంబర్ ఆదివారం 2026

# బహుముఖ పోరాట ధీరుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

## కొండా స్ఫూర్తితో బి.సి వాటా సాధించాలి

చరిత్ర పుటల్లో స్వయం కృషితో తన పేరును తనే లిఖించుకున్న గొప్ప ప్రజ్ఞాశాలి కొండా లక్ష్మణ్ బాపూజి జీవిత చరిత్రను, చరిత్రను వేరుచేసి చూడడం చాలా కష్టం. తెలంగాణ ఏర్పాటులో కీలక భూమిక పోషించి రాజకీయ నాయకుడిగానే కాదు, రాజనీతిజ్ఞుడిగా విశేష కీర్తిని పొందిన బాపూజి జీవిత చరిత్రను ఆవిష్కరించడం అంత సులువైన విషయమేమికాదు. తను జ్ఞాపకం ఎరిగిన నాటినుండి ఉద్యమాలే జీవితంగా బతికి తన సర్వస్వాన్ని ప్రజల కోసం దారపోసిన ధీశాలి, తెలంగాణ కోసం మంత్రి పదవిని తృణప్రాయంగా వదులుకోవడమే కాకుండా తెలంగాణ వచ్చేవరకు ఏ ఒక్క పదవిని తీసుకోనని శపథం చేసి ఆచరించిన మహా నిష్టాగరిష్ఠుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ. 20, 21వ శతాబ్దాల భిన్న దశలలో జీవించిన రాజకీయ నాయకుల్లో బాపూజీ జీవితం విశిష్టమైనది. ఆయన జీవితం తెలంగాణ విశాల రాజకీయ, సాంఘిక చరిత్రల తాలూకు స్వాతంత్ర్యానంతరం కంపుకొడుతున్న భారతదేశపు రాజకీయ చట్రానికి వెలుపల ప్రజా రాజకీయాలకు అద్దం పడుతుంది. పేదలపై పెత్తందారి అరాచకాలకు వ్యతిరేకంగా ఉద్యమించడమే కాకుండా ఏక కాలంలో ఆరు భిన్నమైన అంతర్గత సంబంధం కలిగి ఉన్న ప్రజా ఉద్యమాలతో ఆయన జీవితం ముడిపడి ఉన్నదని చెప్పడం సముచితం. అవి వరుసగా నిజాం వ్యతిరేక పోరాటం, వెనుకబడిన తరగతుల ఉద్యమం, చేనేత సహకారోద్యమం, తెలంగాణ రైతాంగ పోరాటం, స్వాతంత్రోద్యమం, ప్రత్యేక తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలు.

నియంతృత్వ భూస్వామ్య నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా తలెత్తిన ఉద్యమంలో యువ కార్యకర్తగా రాజకీయ జీవితం ప్రారంభించిన బాపూజీ చాలామంది కాంగ్రెస్ నాయకుల మాదిరిగానే అహింసను ప్రబోధించే గాంధేయ తత్వానికి బహిరంగ జీవితంలో కట్టుబడి ఉంటూనే నిజాం పాలనకు వ్యతిరేకంగా జరిగిన సాయుధ ప్రతిఘటనోద్యమంలో ఆయన క్రియాశీలంగా పాల్గొన్నారు. జాతీయోద్యమంలో సామాజిక మూలాలు వీడకుండా ప్రజా రాజకీయాలు చేసిన బాపూజీ చేనేత సహకారోద్యమంలో నేతన్నల హక్కుల సాధనకు శ్రమించారు. చేనేత మగ్గాల యజమానులు, వ్యాపారుల ప్రయోజనాలు, నేత పనివారల ప్రయోజనాలు ఒకటి కాదని ఆయన సాగించిన ఉద్యమం అట్టడుగు శ్రేణులకు చేరువ చేసింది. కార్యకర్తగా స్వాతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర వహించిన బాపూజీ ఎం.ఎస్ రాయ్ ఆలోచనలు, రచనలకు, ప్రసంగాలకు ప్రభావితుడై ఆయన ప్రసంగాలను 'భారత విప్లవ సమస్యలు' అనే పేరుతో ఉర్దూలోకి అనువాదం చేసి ముద్రించారు. రాజకీయాలు, ప్రజా జీవితంలో ఉన్నవారు నిష్కపటంగా, నిజాయితీగా ఉండాలని బోధించిన బాపూజి పరస్పర విరుద్ధమైన సుభాష్ చంద్రబోస్ అతివాద ధోరణి, గాంధీజీ స్వామ్యవాద ఆలోచన ధోరణి బాపూజీపై తీవ్ర ప్రభావం చూపాయి. పల్లెలు, పట్టణాల్లోని మురికి వాడల్లో ఉండే పేదలు కుటీర పరిశ్రమల్లో, వంశపారంపర్యంగా వస్తున్న వృత్తులు చేసుకుని బతికే వారి జీవితాలను మార్చాలని అనుక్షణం తపించిన వ్యక్తి బాపూజి వడ్రంగి, కంసాలి, కంచర, మేధర, బెస్త, కల్లుగీత కార్మికుల, దర్జీల, వడ్డెరుల లాంటి ఉత్పత్తి కులాల అభ్యున్నతి కోసం విశేష కృషి చేశారు. గ్రామీణ జీవణానికి, ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకలై ఉండి కూడా సామాజిక హోదా లేక తక్కువగా చూడ బడుతూ ఎలాంటి అధికార దర్పానికి ఆస్కారం లేని, ఆర్థికంగా గిట్టుబాటు లేని, అశుభ్రకరమైన కుల వృత్తుల్లో సాంప్రదాయంగా మనుగడ సాగిస్తున్న బి.సి కులాలకు నాణ్యమైన విద్య, ఆర్థిక సామర్థ్యం తగినంత లేకుండా సామాజిక, రాజకీయ సాధికారత సాధించడం వీలుకాదనే వాస్తవాన్ని గుర్తించిన బాపూజీ చేనేత వృత్తి కులాలే కాకుండా ఇతర బి.సి కులాలు కూడా తమ తమ వృత్తుల ద్వారా తమ ఆర్థిక స్థోమతను మెరుగుపరచుకొనగలిగే కార్యక్రమాలను ఆయన జీవితకాలంలో ఎన్నో చేశారు. స్వాతంత్ర్యానంతరం రాజకీయాలు భ్రష్టుపట్టిపోవడం, క్రమక్రమంగా రాజకీయ, సామాజిక విలువల పతనంలోనూ బాపూజీ విలువల కోసం నిలబడ్డాడు. బలహీన వర్గాల నాయకత్వం బి.సి ఉద్యమాలు, రిజర్వేషన్ల పేరిట కొందరు అందలాలెక్కే ప్రణాళికలు వేసుకుంటున్న ఇప్పటి నాయకత్వాలకు మొత్తంగా సామాజికన్యాయం దృష్టి కానీ, బలహీన వర్గాల హక్కుల దృష్టి కానీ కొరవడిన కాలంలో బాపూజీ అవగాహనలో, పని విధానంలో లోతైన దృష్టి పెట్టాడు. వ్యవసాయాధారిత వృత్తులు, చేతి వృత్తులు అంతరించిపోతున్న క్రమంలో జీవనోపాది అవసరాలు హఠాత్తుగా కనుమరుగై ప్రత్యామ్నాయం లేక కోట్లాది మంది ఉపాధి కోల్పోతున్న తరుణంలో ఆయన రాజకీయ పోరాటాల్లో అంతర్లీనంగా వృత్తులు బలపడడం గురుంచి యోచన చేసిన మహానీయులు బాపూజీ.

మూడు తరాల ఉద్యమానికి సాక్షిగా నిలిచిన కొండా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర డిమాండ్ ఉద్యమ రూపంలో ముందుకు వచ్చిన అన్ని సందర్భాల్లో బాపూజీ క్రియాశీలక పాత్ర వహించారు. 1956 లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటును ప్రతిఘటించిన ఉద్యమంలో, 1960 దశాబ్దాల చివరి నాళ్ళలో పెద్ద ఎత్తున తలెత్తిన ఉద్యమంలో 1995 లో ముందుకు వచ్చిన రెండో దశ తెలంగాణ ఉద్యమంలో, చివరి దశ తెలంగాణ ఉద్యమంలో బాపూజీ పెద్ద దిక్కుగా ఉంటూ వచ్చారు. తెలంగాణ ఉద్యమం ఓట్లు, సీట్లకు పరిమితమై రాజీ ధోరణితో నడుస్తూ, నిరాశ నిస్పృహలతో జనం ఈసురోమంటున్న దశలో కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రజలలో భవిషత్ పై ఆశలను చిగురింపజేశారు.

దేశానికి స్వాతంత్రం వచ్చి తెలంగాణ ఇండియాలో కలిసిన తర్వాత కొండా లక్ష్మణ్ ఆదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ నుండి 1952 లో తొలిసారిగా ఎమ్మెల్యే గా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీలో 23 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎమ్మెల్యేగా, డిప్యూటీ స్పీకర్ గా, మంత్రిగా విశేష సేవలు అందిచడమే కాకుండా దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా స్వంత పార్టీని సైతం ఎదిరించి బహుజన, శ్రామిక వర్గాల పక్షాన నిలబడిన పక్షపాతి బాపూజి. 1969 లో మొదలైన తొలి దశ తెలంగాణ ఉద్యమమానికి మద్దతుగా తన మంత్రి పదవికి రాజీనామా చేసి ఉద్యమానికి అండగా నిలిచారు. బి.సి లకు మేలు చేసే బి.పి మండల్ కమీషన్ నివేదికకు వ్యతిరేకంగా పార్లమెంటులో రాజీవ్ గాంధీ మాట్లాడినందుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ప్రాధమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేసి వెనుకబడిన తరగతులకు అండగా నిలిచి సామాజిక మూలలను వీడని గొప్ప నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్షపై అమితంగా ఆలోచించే బాపూజీ 2001 లో టిఆర్ఎస్ పార్టీ ఏర్పడినప్పుడు తన ఇల్లునే పార్టీ కేంద్ర కార్యాలయానికి అందించిన సహృదయ సౌజన్య శీలి. తెలంగాణకు పచ్చి వ్యతిరేకి అయిన చంద్రబాబు బాపూజిపై కక్ష కట్టి ఆయన లేని సమయంలో ఆయన ఇంటిని నేల మట్టం చేశారు. ఆ భవనంలోని అన్ని రికార్డులను, స్థిర, చర ఆస్తులను నిరంకుశంగా ప్రభుత్వాదికారులు తీసుకెళ్లారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి ఏక నాయకత్వం పనికిరాదని సమిష్టి నాయకత్వం మాత్రమే ఆశయసిద్ధికి దోహదం చేస్తుందని వెలుగెత్తి చాటిన బాపూజీ విద్యార్థి, యువజనులను చైతన్యం చేసి తన 96 ఏండ్ల వయస్సులో సైతం తెలంగాణ కోసం ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద దీక్ష చేసి తెలంగాణ ఉద్యమంలో సామాజికతను జోడించారు.

ఉర్దూ, మరాఠీ భాషల్లో పాఠశాల విద్యను కొనసాగించిన కొండా లక్ష్మణ్ గాంధీని ఎవరు కలవకూడదని ఆంక్షలు ఉన్నప్పటికీ తన పదహారేళ్ళ వయసులో కొంతమంది విద్యార్థులను వెంటబెట్టుకొని చంద్రాపూర్ లో గాంధీని కలుసుకొని స్వతంత్ర ఉద్యమం పట్ల ఆకర్షితుడయ్యాడు. చిన్నతనంలోనే కొండా యువకులను వెంటబెట్టుకొని మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేశారు. తన ఆందోళనల ద్వారా పేదల ఇనాం భూములు తిరిగి వచ్చేలా చేయడంతో భూస్వాములు కొండాను తిరుగుబాటుదారునిగా చూసారు. హైదరాబాద్ సిటీ కళాశాలలో విద్యనభ్యసించిన కొండా 1938 లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రారంభమైన వందేమాతరం ఉద్యమంలో పాల్గొని జైలు పాలయ్యారు. జాతీయ ఉద్యమంలో యువకులు చేరడం కోసం తన 20 ఏండ్ల వయస్సు నుండే యువకులకు రహస్యంగా శిక్షణ ఇచ్చేవారు. 1938 లో నిజాం పాలనలో పౌర హక్కుల సాధన కొరకు హైదరాబాద్ లో కాంగ్రెస్ సత్యాగ్రహం, హిందూ మహాసభ, ఆర్య సమాజం చేసిన పోరాటంలో పాల్గొని కొండా అరెస్ట్ అయ్యారు.

పదవ తరగతి పాసైన కొండా ఆర్థిక ఇబ్బందుల వల్ల కళాశాల విద్యను మానేసి సాయంకాలం పూట హైకోర్టు నడిపే రెండు సంవత్సరాల న్యాయవాద వృత్తి కోర్సులో చేరి న్యాయవాది అయ్యాడు. న్యాయవాదిగా నిజాం కు వ్యతిరేకంగా పోరాడే వారి తరువున వాదించి కేసులు గెలిపించి సేవలు అందిచారు. ఆనాటి ఉద్యమకారులైన చాకలి ఐలమ్మ, బందగి లాంటి వాళ్లకు న్యాయ సహాయం అందించాడు. డెహ్రాడూన్ లో 1940 లో నిర్వహించిన రాజకీయ శిక్షణకు హాజరై "రెవల్యూషనరీ ఇష్యూస్ ఆఫ్ ఇండియా" అనే అంశంపై ఎం.ఎన్.రాయ్ చేసిన ఉపన్యాసం విని బాపూజీ చాలా ప్రభావితుడయ్యాడు.

స్వాతంత్ర పోరాట సమయంలో షోలాపూర్ లో సుభాష్ చంద్రబోస్ ను కలిసి నిజాం నిరంకుశత్వంపై చర్చించారు. రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్న కొండా ఇంటిని 1941 లో పోలీసులు ముట్టడించారు. పోలీసుల నుండి తప్పించుకొని కొంతకాలం అజ్ఞాతంలో ఉండి కూడా నిజాంకు వ్యతిరేకంగా ఉద్యమం చేసాడు. హైదరాబాద్ నుండి బొంబాయి లోని కాంగ్రెస్ కార్యాలయానికి వెళ్ళి "జాయిన్ ఇండియా" ఉద్యమంలో చురుగ్గా పాల్గొనడమే కాకుండా నిజాం రాజ్యం నుండి వచ్చే శరణార్థుల బాగోగులు చూసారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ 1941 లో ఆదిలాబాద్ జిల్లా మంచిర్యాలలో కిసాన్ సదస్సు ఏర్పాటు చేసి జాతీయ నాయకులు జయప్రకాష్ నారాయణ, ఎన్.జి. రంగా వంటి వారిని ఆహ్వానించారు. 1942 లో క్విట్ ఇండియా ఉద్యమంతో పాటు తెలంగాణ విమోచన ఉద్యమంలో పాల్గొన్న కొండా బ్రిటిష్ రెసిమెంట్ ప్రాంగణం, టెలిగ్రాఫ్ కార్యాలయం ఇతర చోట్ల కాంగ్రెస్ పతాకాన్ని ఎగురవేశారు. నిజాం నిరంకుశ పాలన నుండి సామాన్యులను రక్షించడం కోసం హైదరాబాద్ లోని అనేక ప్రాంతంల్లో పౌర రక్షణ కమిటీలను ఏర్పాటు చేశారు. 1942 లో ఏర్పడిన ఆంధ్ర మహాసభతో అనుబంధం పెంచుకున్న కొండా రావి నారాయణ రెడ్డి, బద్ధం ఎల్లారెడ్డి, ఆరుట్ల





రామచంద్రరెడ్డిలతో కలిసి ఉద్యమంలో పాల్గొన్నారు. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత చేనేత రంగం దెబ్బతినడంతో బాపూజీ పెద్ద ఉద్యమం చేసి యార్న్ కూపన్ పద్ధతిని నిజాం ప్రభుత్వంలో పెట్టించగలిగారు. నిజాం కాలంలో ఉన్న నిర్బంధ వెట్టి చాకిరి గెజిట్ నోటిఫికేషన్ కు వ్యతిరేకంగా బాపూజీ ఉద్యమం చేసి మత్యకారులు, మంగలి, చాకలి, కుమ్మరి, చేనేత కార్మికుల నిర్బంధ ఉచిత సేవల విముక్తి కోసం పోరాటం చేసి విజయం సాధించాడు. 1945 లో నిజాం రాష్ట్ర పద్మశాలి సంఘ అధ్యక్షుడిగా ఎన్నికైన కొండా నిజాం దౌర్జన్యాలను అరికట్టడం కోసం సాయుధ దళాలను ఏర్పాటు చేయలనుకున్నాడు. నిజాం రాష్టాన్ని ఇండియన్ యూనియన్ లో కలపడానికి జరిగిన ప్రయత్నాల్లో కీలకపాత్ర పోషించిన కొండాను 1947 లో నిజాం పోలీసులు అరెస్ట్ చేయడానికి ప్రయతించగా రహస్య జీవితంలోకి వెళ్లి రైల్వే స్టేషన్లు, పోలీస్ స్టేషన్లపైన బాంబులు వేయడమే కాకుండా 1947 డిసెంబర్ 4 న నిజాం నవాబుపై కూడా బాంబు దాడి చేసిన బృందంలో కొండా పాల్గొన్నారు. బాంబు దాడిలో పాల్గొన్న పవార్ ను అరెస్ట్ చేసిన నిజాం పోలీసులు కొండాను అరెస్ట్ చేయలని చూస్తే దొరకకుండా బొంబాయి వెళ్లారు. ఈ కేసులో అనేకమంది కొండా లక్ష్మణ్ స్నేహితులను అరెస్ట్ చేసి జైలుకు పంపారు. తెలంగాణను ఇండియాలో కలిపిన తర్వాత కొండా లక్ష్మణ్ పై ఉన్న కేసులన్ని ఎత్తివేశారు.

బ్రిటిష్ సామ్రాజ్యవాదం, నిజాం నిరంకుశ పాలనను ఎదుర్కొనేందుకు పరస్పర విరుద్ధమైన సుభాష్ చంద్రబోస్ అతివాద ధోరణి, గాంధీ సామ్యవాద ఆలోచన ధోరణిని అనే రెండు ఆయుధాలను బాపూజీ సమయోచితంగా వాడుకున్నాడు. బాపూజీ చేపట్టిన అనేక ఉద్యమాల్లో తండ్రి పోశెట్టి నుండి నేర్చుకున్న క్రమశిక్షణ, తిలక్, ఎం.ఎస్ రాయ్, సుబాష్ చంద్రబోస్ ల నుండి నేర్చుకున్న ప్రగతిశీల భావాల ప్రభావం కనపడుతుంది. కులం, వర్గం, వంశపారంపర్యం ప్రాతిపదికగా సమకూరే గౌరవాలను నిరసించిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ. ప్రజాస్వామ్య స్ఫూర్తిని అందించే భారత రాజ్యాంగం, అంబేద్కర్ ఆలోచన ప్రభావం బాపూజీపై కనిపించేది.

సంఘ సంస్కరణ ఉద్యమాల్లో భాగంగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అసెంబ్లీలో బిల్లు పెట్టడం కోసం బాపూజీ జంట నగరాల్లో అనేక నిరసనలు చేపట్టారు. పద్మశాలి హాస్టల్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన కొండా 1949 లో ప్రభుత్వం చేనేత సహకార సంఘాలు ఏర్పాటు చేసే విధంగా కృషి చేసారు. 1944 నుండి 1960 వరకు రాష్ట్ర పద్మశాలి అధ్యక్షుడిగా, 1951 నుండి 1956 వరకు రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంఘానికి వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగా కొనసాగిన కొండా నిరంతర కృషి వల్లనే హైదరాబాద్ రాష్ట్రం చేనేత వృత్తి నిర్వహించే 15 కులాలకు విద్యా సదుపాయాలు కల్పించేందుకు వెనుకబడిన తరగతుల జాబితాలో చేర్చింది.

బాపూజీ ఎన్నో గౌరవాలు పొందారు. "ఆచార్య" అనే బిరుదు తన సేవల నుండే వచ్చింది. "సహకార రత్న" గా పేరుగాంచారు. 2005 ఆగస్టు 9 న భారత రాష్ట్రపతి "ఎమినెంట్ ఫ్రీడం ఫైటర్" అవార్డు ఇచ్చారు. సత్యాగ్రమం నూరేళ్ళ పండగ సందర్భంగా ఏర్పాటు చేసిన కమిటీలో సభ్యులుగా ఎంపికయ్యారు. 2007 లో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధుల స్క్రీనింగ్ కమిటీకి చైర్మన్ గా నియమించబడ్డాడు.

బాపూజీ 2010 లో ఆదిలాబాద్ జిల్లా వాంకిడి లో కొండా లక్ష్మణ్ బాపూజీ సేవా సధన్ ప్రారంభించి గిరిజనులకు సేవ చేయడానికి 25 లక్షల రూపాయలు విరాళంగా ఇచ్చారు.

బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితమంతా పోరాడిన కొండా జనాభాలో అత్యధిక శాతం ఉన్న వెనుకబడిన తరగతుల సామాజిక న్యాయ ఉద్యమం కోసం వారి సంక్షేమం కోసం బి.సి వెల్ఫేర్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి దానికి 25 లక్షల మూల ధనాన్ని అందించారు.ద

ఇంకొక మాటలో చెప్పాలంటే దక్షిణాదిన తమిళనాడులో ఉద్యమం చేసిన పెరియార్ తర్వాత కొండా లక్ష్మణ్ బాపూజీ అని చెప్పాలి. పెరియార్ ఉద్యమ వారసులు ఆయన స్ఫూర్తితో తమిళనాడులో బాహుజన రాజ్యం స్థాపిస్తే ఎన్నో పోరాటాల చరిత్ర కలిగిన తెలంగాణలో మాత్రం రెండు సార్లు దురాక్రమణకు గురై నేటికి నిరంకుశ పాలన కొనసాగుతూ మెజార్టీ ప్రజలైన అణగారిన వర్గాలను శ్రమ దోపిడి చేస్తున్నారు.

విలక్షణ వ్యక్తిత్వం గల బాపూజీ స్వాతంత్రం, న్యాయం, సమానత్వం సాధించేందుకు అలుపెరుగని సామాజిక, రాజకీయ పోరాటం చేసిన గొప్ప వ్యక్తి. తన రహస్య జీవితంలోనే మద్రాస్ లో 1948 జూన్ 27 న డాక్టర్ శకుంతలాదేవితో బాపూజి కి వివాహం జరిగింది. చైనా యుద్ధం క్షతగాత్రులకు భార్య శకుంతలాదేవిని వెళ్లి సేవలు చేయమని ప్రోత్సహించారు. బాపూజీ ఇద్దరి కుమారులలో ఒకరు ఇండియన్ ఎయిర్ పోర్స్ లో చేరి అసువులు బాసారు. నిజాం రాజ్యం ఆదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ తాలూకాలోని మారుమూల గ్రామం వాంకిడిలో కొండా పోశెట్టి, అమ్మక్కలకు 1915 సెప్టెంబర్ 27 న జన్మించిన బాపూజీ 97 సంవత్సరాలు జీవించి 2012, సెప్టెంబర్ 21 న తుదిశ్వాస విడిచారు. పీడిత ప్రజల విముక్తి కోసం బహుముఖ పోరాటం చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ నేటి తరం యువతకు ఆదర్శం కావాలి.

బాపూజీ తన జీవితకాలంలో ఎంతో మంది మహానీయులతో సత్సంబంధాలు కొనసాగించారు. నెహ్రూ, లాల్ బహుదూర్ శాస్త్రి, సర్వేపల్లి రాధాకృష్ణ, ఇందిరాగాంధీ, కామరాజ్ నాడార్, నిజలింగప్ప, మొరార్జీ దేశాయ్, టంగుటూరి అంజయ్య, కె.వి. రంగారెడ్డి, సురవరం ప్రతాపరెడ్డి, రాజీవ్ గాంధీ, సోనియాగాంధీ, మన్మోహన్ సింగ్ లాంటి నాయకులతో సత్సంబంధాలు కొనసాగించారు. పీడిత ప్రజల పక్షాన జీవితాంతం పోరాటం చేసిన బాపూజి పేరు రాష్ట్ర ముఖ్యమంత్రి అభ్యర్థిగా కాంగ్రెస్ అధిష్ఠానం పరిశీలనలో ఉందనే సంగతి తెలుసుకున్న ఆనాటి అగ్రకుల నాయకులు ఒక్కటై రాజకీయంగా ఆయనను ఒంటరిని చేశారు. నేటికి తెలంగాణలో బి.సి ముఖ్యమంత్రి డిమాండ్ కొనసాగుతుంది. తొమ్మిది దశాబ్దాల తెలంగాణ సామాజిక చరిత్ర, ఉద్యమాలు, సామాజిక, ఆర్థిక న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాత్రుత్వానికి సంబంధించిన అనేక పరిణామాలు కొండా జీవితంతో ముడిపడి ఉన్నాయి.

బాపూజీ వంటి వ్యక్తిత్వం, సౌశీల్యం, సంకల్ప బలం, త్యాగశీలత, నేటి సమాజానికి ఎంతో ఆదర్శనీయం. విద్యారంగంలో జరిగిన కృషితో ఉద్యోగాల్లో ప్రవేశించిన ఉద్యోగులు వ్యక్తిగత అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వకుండా, రాజకీయాల్లో ఎదిగిన వారు దళారులుగా మారకుండా కొండా లక్ష్మణ్ బాపూజీ లాంటి మహనీయుల అడుగుజాడల్లో పయనించడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి.

సాయుధ పోరాటం మొదలుకొని 2014 లో తెలంగాణ రాష్ట్ర సాధన వరకు ఎందరో మహానుభావులు, సామాన్యులు త్యాగం చేసారు. అలాంటి త్యాగధనులను గుర్తించి వారి చరిత్రను సమాజానికి తెలియజెప్పాల్సిన బాధ్యత మరిచిన టిఆర్ఎస్ పార్టీ త్యాగధనుల చరిత్రను కనుమరుగు చేయడానికి తెలంగాణ తల్లి విగ్రహాలను ఊరూరా పెట్టిస్తున్నారు.

సామాజిక పోరాటాల ఉధృతి గమనించిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఇటీవల చాకలి ఐలమ్మ, కొండా లక్ష్మణ్ బాపూజి జయంతులను ప్రభుత్వం అధికారికంగా జరపాలని నిర్ణయించడం సంతోషకరం. మొక్కుబడిగా జయంతి కార్యక్రమాలు చేసే పాలకులు చిత్తశుద్ధితో మహనీయులు కలలు కన్న తెలంగాణ కోసం కృషి చేయాలి. లేని పక్షంలో త్యాగధనులు కోరుకున్న సబ్బండ వర్గాలు విముక్తి చెందే సంపూర్ణ తెలంగాణ కోసం ప్రజలు మరో పోరాటానికి సిద్ధమవుతారు. కొండా స్ఫూర్తితో బి.సి ల హక్కుల కోసం, బి.సి ల అభివృద్ధికి దోహదం చేసే బి.సి కులాల జనగణన, చట్టసభల్లో బి.సి లకు రిజర్వేషన్లు, మహిళా బిల్లులో బి.సి లకు రిజ్వేషన్లు, క్రిమీలేయర్ తొలగింపు, రిజర్వేషన్లపై సీలింగ్ ఎత్తివేత, న్యాయ విభాగంలో బి.సి రిజ్వేషన్ల కోసం పోరాటం చేయాలి.

(సెప్టెంబర్ 27 ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111 వ జయంతి సందర్భంగా)

సాయిని నరేందర్
న్యాయవాది
రాజకీయ, సామాజిక విశ్లేషకులు
9701916091

# మూసీ ఉగ్రరూపం.. హైదరాబాద్‌ను మార్చిన మహా వరద

## 1908 సెప్టెంబర్ వరదలు తెలంగాణ చరిత్రలో చెరగని విషాదం



హైద్రాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రత్యేక కథనం

హైదరాబాద్ నగర చరిత్రలో 1908 సెప్టెంబర్ నెల ఒక విషాద అధ్యాయాన్ని లిఖించింది. మూసీ నది ఉగ్రరూపం దాల్చి నగరాన్ని అతలాకుతలం చేసిన మహా వరదలు వేలాది కుటుంబాలను కన్నీటిలో ముంచాయి. సెప్టెంబర్ 26, 27 తేదీల్లో కురిసిన భారీ వర్షాల అనంతరం సెప్టెంబర్ 28న వరద బీభత్సం తారస్థాయికి చేరింది. ఈ విపత్తులో సుమారు 15 వేల మంది ప్రాణాలు కోల్పోయినట్లు చారిత్రక ఆధారాలు పేర్కొంటున్నాయి.

**వర్షం నుంచి మహా విపత్తు**

1908 సెప్టెంబర్ 26న హైదరాబాద్, మూసీ పరివాహక ప్రాంతాల్లో భారీ వర్షాలు ప్రారంభమయ్యాయి. వర్షపాతం తీవ్రత పెరగడంతో ఎగువ ప్రాంతాల్లోని నీటి వనరులు నిండిపోయాయి. సెప్టెంబర్ 27న మూసీ నదిలో నీటిమట్టం వేగంగా పెరిగి, వరద నీరు హైదరాబాద్ వైపు దూసుకొచ్చింది.
సెప్టెంబర్ 28 తెల్లవారుజామున పరిస్థితి మరింత భయానకంగా మారింది. మూసీ నది తన సాధారణ ప్రవాహ పరిధిని దాటి నగరంలోని అనేక ప్రాంతాల్లోకి ప్రవేశించింది. ఇళ్లు, రహదారులు, వంతెనలు నీట మునిగాయి. జనజీవనం పూర్తిగా స్తంభించింది.

**హైదరాబాద్‌కు చీకటి రోజు**

కోల్సావాడి, ఘాన్సీ బజార్, చాదర్‌ఘాట్, అఫ్జల్‌గంజ్, జాంబాగ్ తదితర ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. వేలాది ఇళ్లు ధ్వంసమయ్యాయి. అనేక కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి.
మూసీ ఉధృతి అంత తీవ్రంగా ఉండటంతో నది పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ప్రాణాలు కాపాడుకోవడమే ప్రధాన సవాలుగా మారింది. కొందరు ఇళ్ల పైకప్పులపై, మరికొందరు చెట్లు, ఎత్తైన ప్రదేశాలను ఆశ్రయిస్తూ ప్రాణాలు దక్కించుకున్నారు.

వంతెనలను ముంచెత్తిన వరద
మూసీపై ఉన్న పలు వంతెనలు వరద ఉధృతికి తీవ్రంగా దెబ్బతిన్నాయి. అఫ్జల్, ముసల్లం జంగ్, చాదర్‌ఘాట్ ప్రాంతాల్లో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. నగరంలోని రెండు వైపుల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి.
ఈ వరద హైదరాబాద్ ఎదుర్కొన్న అత్యంత భయానక ప్రకృతి విపత్తుల్లో ఒకటిగా చరిత్రలో నిలిచిపోయింది.

**ప్రాణనష్టం తీరని విషాదం**

1908 మూసీ వరదల్లో సుమారు 15,000 మంది మరణించినట్లు పలు చారిత్రక ఆధారాలు పేర్కొంటున్నాయి. వేలాది ఇళ్లు ధ్వంసమై, పెద్ద సంఖ్యలో ప్రజలు నిరాశ్రయులయ్యారు.
ఈ విషాదానికి సంబంధించిన చారిత్రక వర్ణనల్లో ఒక ఆసక్తికరమైన ఘటన కూడా కనిపిస్తుంది. వరదల సమయంలో ఒక పెద్ద చింతచెట్టు అనేక మందికి ఆశ్రయంగా నిలిచిందని చెబుతారు. ప్రాణభయంతో చెట్టెక్కిన ప్రజలు వరద తగ్గే వరకు అక్కడే ఉండాల్సి వచ్చింది.

**వరద తర్వాత మారిన హైదరాబాద్**

1908 వరదలు హైదరాబాద్ నగర పాలకులకు ఒక కీలకమైన పాఠాన్ని నేర్పాయి. భవిష్యత్తులో ఇలాంటి విపత్తులను ఎదుర్కొనేందుకు నగరంలో శాస్త్రీయమైన వరద నియంత్రణ, డ్రైనేజీ, నీటి నిర్వహణ వ్యవస్థలు అవసరమని స్పష్టమైంది.
ఈ నేపథ్యంలో ప్రముఖ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యను వరద నియంత్రణ చర్యలపై సలహాలు ఇవ్వడానికి ఆహ్వానించారు. ఆయన సూచనల్లో వరద నియంత్రణ, మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ, నీటి ప్రవాహ నిర్వహణ, జలాశయాల నిర్మాణం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇచ్చారు.

లిఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌కు పునాది

1908 వరదల అనంతరం హైదరాబాద్ భవిష్యత్తు నీటి భద్రత, వరద నియంత్రణకు సంబంధించి పలు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ వంటి జలాశయాల నిర్మాణానికి మార్గం ఏర్పడింది.
ఈ జలాశయాలు హైదరాబాద్ నగరానికి తాగునీటి సరఫరాతో పాటు వరద నియంత్రణలోనూ కీలక పాత్ర పోషించాయి.

**నగర ప్రణాళికకు కొత్త దిశ**

1908 విపత్తు తర్వాత హైదరాబాద్ నగర అభివృద్ధిలో ప్రణాళికాబద్ధతకు ప్రాధాన్యం పెరిగింది. నగర మౌలిక వసతుల అభివృద్ధి, రహదారులు, డ్రైనేజీ, గృహ నిర్మాణం, ప్రజారోగ్యం వంటి అంశాలపై మరింత దృష్టి పెట్టారు.
తదుపరి కాలంలో ఏర్పడిన సిటీ ఇంప్రూవ్‌మెంట్ బోర్డు వంటి సంస్థలు హైదరాబాద్ నగర ఆధునికీకరణలో కీలక పాత్ర పోషించాయి.

**మూసీ హైదరాబాద్ జీవనాడి**

మూసీ నది హైదరాబాద్ నగర చరిత్రతో విడదీయరాని అనుబంధాన్ని కలిగి ఉంది. నగరం గుండా ప్రవహించే ఈ నది ఒకప్పుడు ప్రజల జీవన విధానంలో ముఖ్యమైన భాగంగా ఉండేది. అయితే 1908 వరద దాని మరో రూపాన్ని ప్రపంచానికి చూపించింది.
అందుకే 1908 మూసీ వరద కేవలం ఒక ప్రకృతి విపత్తు కాదు. ఒక నది నగర భవిష్యత్తును ఎలా ప్రభావితం చేయగలదో చూపించిన చారిత్రక సంఘటన.

**నేటి సమాజానికి చరిత్ర ఇచ్చే సందేశం**

1908 మూసీ వరదలు నేటి తరానికి కూడా విలువైన పాఠాలను అందిస్తున్నాయి. నదులు, చెరువులు, కుంటలు, నాలాలు సహజ నీటి ప్రవాహ వ్యవస్థలో కీలక భాగాలు. వాటిని ఆక్రమించడం లేదా సహజ ప్రవాహానికి ఆటంకం కలిగించడం భవిష్యత్తులో తీవ్రమైన పరిణామాలకు దారితీయవచ్చు.
అందువల్ల చెరువులను కాపాడటం, నాలాలను సంరక్షించడం, నదీ పరివాహక ప్రాంతాలను రక్షించడం, శాస్త్రీయ నగర ప్రణాళికను అమలు చేయడం, ముందస్తు విపత్తు నిర్వహణ వ్యవస్థలను బలోపేతం చేయడం సమాజం మొత్తం బాధ్యత.
ముగింపు
1908 సెప్టెంబర్ మూసీ మహా వరద హైదరాబాద్ చరిత్రలో చెరగని విషాదాన్ని మిగిల్చింది. వేలాది ప్రాణాలను బలిగొన్న ఈ విపత్తు నగర భవిష్యత్తును మాత్రం కొత్త దిశలో నడిపించింది.
ప్రకృతిని జయించడం కాదు.. ప్రకృతితో సమన్వయంగా జీవించడమే స్థిరమైన భవిష్యత్తుకు మార్గం అని మూసీ చరిత్ర మనకు గుర్తుచేస్తుంది.
"మూసీ వరద ఒక నగరాన్ని ముంచింది..
కానీ ఆ విపత్తు నుంచి పుట్టిన పాఠాలు ఒక నగర భవిష్యత్తును నిర్మించాయి."

రచన
– దేవర సాగర్
లిస్కూల్ అసిస్టెంట్ తెలుగు,
కొమ్మాల, వరంగల్.
9701274596.

## సుగుణ గ్యాస్ట్రో కేర్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యేలు నాయిని, కేఆర్ నాగరాజు

**హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్ హన్మకొండ**



నగరంలోని కాకాజీ కాలనీ లోని డాక్టర్ రాకేష్ కిరణ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సుగుణ గ్యాస్ట్రో కేర్ సెంటర్ ను శనివారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు ముఖ్య అతిధులు గా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందజేయాలని వారు సూచించారు. బయట ఆయిల్ ఫుడ్ తీసుకోవడం వలన గ్యాస్ట్రో సమస్యలు ఏర్పడుతున్నాయని నాణ్యమైన ఆహార పదార్థాలు తీసుకోవాలని మన ఆరోగ్యం పై ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.అనంతరం డాక్టర్ రాకేష్ కిరణ్ మాట్లాడుతూ మావద్ద ప్రత్యేక గ్యాస్ట్రో వైద్య సేవలను అందంచడం జరుగుతుందని కడుపులో మంట కడుపులో ఉబ్బరం ఛాతిలో మంట,ఆజీర్తి,పుల్లని త్రేన్పులు,కడుపులో అల్సర్ (పుండ్లు), రక్తపు వాంతులు / విరేచనాలు,దీర్ఘకాలిక విరేచనాలు,ఆహారం మింగడంలో ఇబ్బంది,మలబద్ధకం,ఫుడ్ పాయిజనింగ్,లివర్ సిర్రోసిస్, పచ్చ కామెర్లు (జాండిస్),లివర్ వ్యాధులు,కడుపులో క్యాన్సర్,పేగు పూత , గాల్ బ్లాడర్ రాళ్ళు (పిత్తాశయం),గాల్ బ్లాడర్ / బైల్ డక్ట్ క్యాన్సర్, ఫైల్స్ (ఆర్షమొలలు),ప్రేగులో క్షయ (టి.బి.),పాంక్రియాటైటిస్,వైరల్ హెపటైటిస్ (ఎ,బి,సి,డి,ఇ),కడుపులో నీరు రావడం,మద్యపానంలో వచ్చు లివర్ జబ్బులు,, యాసిడ్ మింగిన వారికి చికిత్స,పెద్ద ప్రేగు క్యాన్సర్, ఆకలి మందగించడం,లివర్ పై కొవ్వు చేరడం వంటి ఎమర్జెన్సీ సేవలను అందిస్తామని తెలిపారు.అలాగే నాణెములు, పిన్నీసులు, చేపముల్లు, ఎముకలు అన్నవాహికలో అడ్డుపడుట మొదలగు వాటిని
చూసి తీయుటకు మావద్ద ప్రత్యేక వైద్య పరికరములు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఎండోస్కోపి / కొలొనొస్కోపి ద్వారా ప్రత్యేక వైద్య చికిత్స సేవలు అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కాళీ ప్రసాద్ , కూడా మాజీ చైర్మన్ సుందర్రాజు యాదవ్, స్థానిక కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్ జక్కుల, రవీందర్ యాదవ్, తోట వెంకన్న, బొజ్జ సమ్మయ్య యాదవ్, డాక్టర్ శ్రీకాంత్ యాదవ్ అసిస్టెంట్ ప్రొఫెసర్, తదితరులు పాల్గొన్నారు.

## సహారా పొదుపు ఖాతాదారుల ఆందోళన




తమకు కేంద్ర ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్ లో సమావేశమైన సహారా బాధితులు...
అనంతరం అంబేద్కర్ కూడలి వద్దకు ర్యాలీగా వెళ్లి సహారా బాధితులు నిరసన...
కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని న్యాయం చేయాలని డిమాండ్...
ఎంతగానో ఆశగా కూడబెట్టుకున్న తమ డబ్బులు కేంద్ర ప్రభుత్వం ఇప్పించాలి బాధితులు డిమాండ్ చేశారు.

## బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతు.

### సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు.

**హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్**

సెప్టెంబర్ 28, 29, 30 మూడు రోజులు జరిగే బ్యాంకు ఉద్యోగుల, అధికారుల దేశవ్యాప్త సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతును తెలియజేస్తూ ఈ ముద్రించిన కరపత్రాన్ని ఈరోజు స్థానిక సిఐటియు ఆఫీసులో ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ ప్రభుత్వ బ్యాంకుల ప్రైవేటీకరణ ఆపాలని, బ్యాంకు ఉద్యోగులకు, అధికారులకు వారానికి 5 రోజుల పని విధానాన్ని అమలు చేయాలని, గతంలో జరిగిన ఒప్పందం ప్రకారం ప్రొడక్టివిటీ లింక్డ్ ఇన్సెంటివ్ పథకం లోపాలను సరిచేయాలని, 12వ వేతన ఒప్పందంలోని మిగిలిన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ 2026 సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో 3 రోజులు దేశవ్యాప్త సమ్మెకు బ్యాంకు ఉద్యోగులు, అధికారుల సంఘాలు పిలుపునిచ్చాయి, ఈ సమ్మెకు సిఐటియు జిల్లా కమిటీ సంపూర్ణ మభ్యతను తెలియజేస్తుందని అన్నారు, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, ప్రభుత్వ రంగ బ్యాంకులు ప్రైవేటీకరణ జరిగితే కేవలం ఉద్యోగులకు, అధికారులకు మాత్రమే కాకుండా సామాన్య, మధ్యతరగతి, పేద ప్రజలకు నష్టం జరుగుతుందని తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ పరాదీనమయ్యే పరిస్థితులు ఏర్పడతాయని, ఇది దేశానికి నష్టమని ఇలాంటి తప్పుడు నిర్ణయాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం మానుకోవాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో సిపిల్లి రవీందర్, పైడిపల్లి నాగయ్య, నరేష్,ఎండి, కాజా, ఇరుగురాళ్ళ లచ్చయ్య, ఎండి, ముస్తఫా, నగేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.
ధన్యవాదములతో
ఎరవెల్లి ముత్యంరావు
సిఐటియు జిల్లా కార్యదర్శి

## వరసిద్ధి సిల్క్స్ షోరూం ను ప్రారంభించిన సినినటి రాజ్ పూత్ పాయల్




**హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్ హన్మకొండ**
హనుమకొండ : హనుమకొండ చౌరస్తా లో నూతనంగా ఏర్పాటు చేసిన వరసిద్ధి సిల్క్స్ షోరూం ను శనివారం ప్రముఖ సినినటి రాజ్ పూత్ పాయల్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సినినటి రాజ్ పూత్ పాయల్ మాట్లాడుతూ వరంగల్ కు రావడం సంతోషంగా ఉందన్నారు.వరసిద్ధి సిల్క్స్ షోరూం ను ప్రారంభించడం ఆనందంగా ఉందని ఇందులో సరి కొత్త డిజైన్ ల తో కూడిన సారీలు, డ్రెస్సు ఉన్నాయని అందరూ విచ్చేసి ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాబోయే దసరా, దీపావళి పండుగలకు సరికొత్త అవకాష మని అన్నారు. అనంతరం సిని నటి అభిమానులను అలరించారు. ఈ కార్యక్రమం లో వరసిద్ధి సిల్క్స్ షోరూం యాజమాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గణేశ్ నిమజ్జనం

## - భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి హర్షం - సహకరించిన యంత్రాంగానికి కృతజ్ఞతలు



హిమాయత్ నగర్, సెప్టెంబర్ 26:
నగరంలో తొమ్మిది రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన గణేశ్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన మహోత్సవం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా కన్వీనర్ కోయాడ నర్సింగ్ గౌడ్, హిమాయత్‌నగర్ డివిజన్ కన్వీనర్ గోపిశెట్టి ప్రమోద్ తెలిపారు. శనివారం రాత్రి హిమాయత్‌నగర్‌లోని ప్రధాన స్వాగత వేదిక వద్ద వారు మీడియాతో మాట్లాడారు. మహోత్సవం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సజావుగా సాగేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఉత్సవాల విజయవంతానికి విశేష సేవలందించిన పోలీస్ కమిషనర్, సీఐలు, పోలీస్ సిబ్బంది, జీహెచ్ఎంసీ అధికారులు, పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా శాంతిభద్రతల పరిరక్షణ, పారిశుధ్య నిర్వహణలో అధికార యంత్రాంగం, ఉత్సవ సమితి కార్యకర్తలు సమన్వయంతో పనిచేశారని కొనియాడారు. స్వాగత వేదిక ద్వారా భక్తులకు సేవలందించిన సమితి ప్రతినిధులు గోపిశెట్టి ప్రమోద్, ధీరేందర్ బియానీ, మల్లికార్జున్, మహేష్, సంతోష్ తదితర సభ్యుల కృషిని ప్రశంసించారు. నగర ప్రజలు, భక్తులు, వివిధ శాఖల సమష్టి సహకారంతోనే ఈ ఉత్సవాలు విజయవంతమయ్యాయని వారు హర్షం వ్యక్తం చేశారు.